ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com

# జయభేరి

14-04-2024
ఆదివారం
మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

సంపుటి : 01 | సంచిక : 238 | పేజీలు : 5 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత

jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

# మూడు సీట్లపై తుది నిర్ణయం

- ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్




**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 13:**

తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెడితే కాంగ్రెస్ మాత్రం ఇంకా అభ్యర్థుల వెతుకులాటలోనే సతమతమవుతోంది. ఇప్పటికే 14 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ ఇంకో మూడు స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. మూడు స్థానాల్లో హైదరాబాద్ స్థానంలో అభ్యర్థిని ప్రకటించడానికి పెద్ద ఇబ్బంది లేకపోయినా మిగతా రెండు స్థానాలపై కాంగ్రెస్ హై కమాండ్ తర్జనభర్జన పడుతోంది. ఖమ్మం, కరీంనగర్ సెగ్మెంట్లలో ఎవరిని అభ్యర్థిగా ప్రకటించాలనే విషయంలో హస్తం నేతలు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. హైదరాబాద్ నుండి మైనార్టీ నేతకే టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. హైదరాబాద్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అలీ మస్కటి పేరును పరిశీలిస్తోంది. బీజేపీ తరపున మహిళ నేత బరిలో ఉన్న కారణంగా మైనార్టీ మహిళ నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందనే చర్చ కూడా నడుస్తోంది. సుప్రీం కోర్టు అడ్వకేట్ తుబ్సుం పేరును కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఇక హైదరాబాద్ నుండి టెన్నిస్ స్టార్ సానియా మీర్జాను ...మిగతాది 2 లో

# సీబీఐ కస్టడీకి కవిత

- ఈరోజు నుంచి కవితను ఇంటరాగేట్ చేయనున్న సీబీఐ
- మూడు రోజుల పాటు ప్రశ్నించనున్న సీబీఐ
- సాయంత్రం కుటుంబ సభ్యులను కలిసే వెసులుబాటు



**జయభేరి, న్యూ ఢిల్లీ:**

లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ ఈరోజు నుంచి విచారించనుంది. కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సీబీఐకి మూడు రోజుల కస్టడీకి అనుమతించిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఇంటరాగేషన్ ఈరోజు ప్రారంభం కానుంది. కవిత బుచ్చిబాబు మధ్య జరిగిన వాట్సాప్ చాట్ ఆధారంగా ఇంటరాగేషన్ జరగనున్నట్టు తెలుస్తోంది. దీంతో పాటు అప్రూవర్లుగా మారిన అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రారెడ్డి, దినేశ్ అరోరా, మాగుంట రాఘవలు ఇచ్చిన వాంగ్మూలాలను చూపించి ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 15వ తేదీ వరకు కవిత సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అనుమతించింది. ఆమె తరపు న్యాయవాదులు కూడా ఆమెను కలవొచ్చు. మరోవైపు ఇంటి భోజనం, జపమాల, పుస్తకాలు, బెడ్ ను కోర్టు అనుమతించింది. ఆప్ కు రూ. 100 కోట్లు చెల్లించిన వ్యవహారంలో కవిత కీలక పాత్ర పోషించారని సీబీఐ అభియోగాలు మోపింది. నకిలీ భూ విక్రయం పేరుతో శరత్ చంద్రారెడ్డి నుంచి కవిత రూ. 14 కోట్లు తీసుకున్నారని సీబీఐ తెలిపింది. రూ. 14 కోట్లు ఇవ్వకపోతే తెలంగాణలో అరబిందో ఫార్మా ఉండదని బెదిరించారని చెప్పింది.



# నిప్పులు చెరిగిన సంజయ్

- ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కప్ బీజేపీదే.
- 400 స్థానాలతో మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు తథ్యం
- కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు....
- నా ప్రొగ్రెస్ రిపోర్ట్ ప్రజలముందు ఉంచాను
- కరీంనగర్ జనం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?

**జయభేరి, కరీంనగర్:**

కరీంనగర్ లో జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో 'బూత్ విజయ సంకల్ప్ అభియాన్' సమావేశంలో బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమావేశానికి బండి సంజయ్ తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన బండి సంజయ్, పార్లమెంట్ ఎన్నికలను క్రికెట్ తో పోలుస్తూ... హాట్ కామెంట్స్ చేశారు. ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తుందన్నారు. ఒకవైపు నరేంద్రమోదీ ...మిగతాది 2 లో

# 14 సీట్లే లక్ష్యంగా రేవంత్ వ్యూహాలు



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 13:**

**లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా దూకుడు పెంచారు సీఎం రేవంత్ రెడ్డి. 14 ఎంపీ సీట్లు గెలవాలని టార్గెట్ గా పెట్టుకున్న ఆయన.. అధిష్టానం ఆశీస్సులు కావాలని కోరుతున్నారట. ఇంతకీ సీఎం రేవంత్ ఏ అంశాలను అధిష్టానం ముందు పెట్టారు. పార్టీ అధిష్టానం నుంచి సీఎం రేవంత్ ఎలాంటి సహకారం కోరుతున్నారు?**


పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్రెడ్డి.. మెజార్టీ సీట్లు గెలుచుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక.. ప్రచారం వ్యూహం అంత బానే ఉన్నా.. సర్వే రిపోర్టులు మాత్రం కాస్త తేడా కొడుతున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో క్యాస్ట్ ఈక్వేషన్స్పై పార్టీ నేతల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అలర్ట్ అయ్యారు. పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. 14 ఎంపీ సీట్లు సాధించాలంటే.. ఇంకా ప్రకటించబోయే మూడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై జాగ్రత్తగా వ్యవహరించాలంటున్నారు రేవంత్. హస్తిన పర్యటనలో అధిష్టానం దగ్గర కొన్ని అంశాలు ప్రస్తావించిన ఆయన.. సోషల్ ఇంజనీరింగ్ అంశాలు పార్టీని ఇబ్బంది పెడుతున్నాయని వివరించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ప్రకటించిన ...మిగతాది 2 లో

# ఢిల్లీకి కేటీఆర్



**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్లో అరెస్ట్ అయి ప్రస్తుతం సీబీఐ కస్టడీలో ఉన్న సోదరి కవితను కలిసేందుకు కేటీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు సమాచారం. కస్టడీ సమయంలో రోజూ గంట పాటు కుటుంబ సభ్యులను కలిసేందుకు వెసులుబాటు ఉంది. ప్రస్తుతం సీబీఐ ...మిగతాది 2 లో



## విశ్వ విజేత.. భారత భాగ్య విధాత... పాదాభివందనం

...మిగతాది 2 లో

# గేమర్స్ తో మోడీ భూటీ

**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 13**

దేశంలో మోదీ చేపట్టిన వినూత్న కార్యక్రమాల జాబితాలో మరో రంగం కీలక స్థానం సంపాధించుకుంది. గేమర్స్‌తో సమావేశం నిర్వహించడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మోదీకి అన్నింటిపట్ల ఉన్న అభిరుచి, దార్శనికతకు ఇది తార్కాణంగా భావిస్తున్నారు టెక్కీలు. అయితే పబ్ జీ లాంటి యాక్షన్ ప్లానింగ్ గేమ్స్ పై కేంద్రం కొన్ని ఆంక్షలు విధించినటప్పటికీ వాటిని నిషేధించే దిశగా చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం దేశ యువత దీనిపై చూపిస్తున్న మక్కువను మోదీ పసిగట్టారనే చెప్పాలి. యువతరం నాడిని పట్టుకోవడంలో సిద్ధహస్తులు మోదీ. అయితే అలాంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారతదేశంలోని ప్రముఖ గేమర్లతో చిట్ చాట్ నిర్వహించి వారితో మమేకం అయ్యారు. గేమింగ్ వర్సెస్ గ్యాంబ్లింగ్ అనే అంశంపై చర్చ నడిచింది. ఇందులో ఏడు మంది గేమర్స్ పాల్గొన్నారు.

ఈ సమావేశం తరువాత ప్రధాని మోదీ గేమింగ్ పరిశ్రమను జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తారనే ఊహాగానాలకు తెరపడింది. మహిళా గేమర్ పబ్ జీ పై ఇచ్చిన వివరణ మోదీని బాగా అకట్టుకుంది. ఈ గేమ్ తో పాటు పలు ఆన్లైన్ గేమ్స్ విషయంలో రెగ్యులేటరీ ఫ్రేమ్వర్క్ను రూపొందించడంలో ఆమె కీలక అంశాలను పేర్కొంది. భారతదేశంలో ప్రస్తుతం గేమింగ్ పరిశ్రమ విస్తృతంగా విస్తరిస్తోంది. దీన విలువ రూ. 15,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. ఇది రాబోయే రోజుల్లో రూ. 33,000 కోట్ల స్థాయిని దాటవచ్చని అంచానా వేసింది. దీని కోసం తాము కృషి చేస్తున్నట్లు వివరించింది. ప్రధాని



మోదీని కలిసిన ప్రముఖ గేమర్లలో అనిమేష్ అగర్వాల్ (8బిట్థగ్), మిథిలేష్ పాటంకర్ (మిత్పాట్), పాయల్ ధరే (పాయల్ గేమింగ్), నమన్ మాథుర్ (సోల్మోర్టల్), గణేష్ గంగాధర్ (స్క్రోమ్కస్సీ), తీర్థ మెహతాతో పాటు అన్షు బిష్త్ ఉన్నారు. వీటన్నింటితో పాటు, ప్రధాని మోడీ అనేక రకాల ఆటలను స్వయంగా ఆడి మంచి అనుభూతిని పొందారు. ఈ గేమింగ్ రూపకల్పనలో గేమింగ్ క్రియేటర్స్, గేమర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కూడా అడిగారు.

**గేమింగ్ రంగాన్ని మరింత అభివృద్ధి..**

మోదీతో మాట్లాడుతున్న సమయంలో, గేమింగ్ పరిశ్రమకు నియంత్రణ తీసుకురావాలని ఒక ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మూడు సీట్లపై..

బరిలో దింపితే బాగుంటుందనే చర్చ కూడా నడుస్తోంది. సానియా మీర్జాను పోటీకి ఒప్పిస్తే అసదుద్దీన్ ఒవైసీని హైదరాబాద్‌కే పరిమితం చేయొచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.పార్లమెంట్ ఎన్నికల హడావిడి మొదలు కాకముందే కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం సీటు ఒక హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి ఖమ్మంలో ఒక్క సీటు మినహా మిగతా అన్ని అసెంబ్లీలు కాంగ్రెస్ ఖాతాలోనే ఉన్నాయి కాబట్టి అక్కడ ఎవరు బరిలో ఉన్నా గెలుపు కాంగ్రెస్‌కే అని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్‌కి అక్కడ ఉన్న ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం ఇటీవలే కాంగ్రెస్ గూటికి వచ్చిన నేపథ్యంలో ఖమ్మం కాంగ్రెస్ కంచుకోటగా మారింది. ఇక అక్కడ టికెట్ కోసం ముగ్గురు మంత్రులు పోటీ పడుతున్నారు. తన తమ్ముడికి టికెట్ ఇస్తే గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ పెద్దలకి చెప్పినట్టు సమాచారం. ఇక తన సతీమణి నందినికి టికెట్ కేటాయించాల్సిందిగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి హై కమాండ్‌కి విన్నవించినట్టు తెలుస్తోంది. ఇక మరో మంత్రి తుమ్మల సైతం తమ కుమారుడు యుగేందర్‌కి ఖమ్మం సీటు ఇవ్వమని కోరారు. సీనియర్ నేత వీహెచ్, వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ సైతం ఖమ్మం టికెట్ కోసం అధిష్ఠానాన్ని కలిశారు. అయితే సామాజిక సమీకరణలో భాగంగా ఖమ్మం టికెట్ కమ్మ సామాజిక వర్గానికి ఇస్తే బాగుంటుందనే చర్చ నడుస్తోంది. దానిలో భాగంగా నందమూరి సుహాసిని పేరు తెరపైకి వచ్చింది. ఇక పొంగులేటి వియ్యంకుడు రఘురామి రెడ్డి పేరు కూడా కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి ఆరు టికెట్లు ఇవ్వడంతో ఖమ్మం స్థానాన్ని కమ్మ లేదా బీసీలకు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది.కరీంనగర్ పార్లమెంట్ విషయంలో సైతం కాంగ్రెస్ ఒక క్లారిటీకి రాలేకపోతోంది. కరీంనగర్ నుండి పోటీ చేయాల్సిందిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అధిష్ఠానం కోరగా జీవన్ రెడ్డి మాత్రం తాను నిజామాబాద్ నుండి పోటీ చేస్తానని చెప్పడంతో కరీంనగర్ టికెట్ పెండింగ్‌లో పడింది. ఇక ఆ స్థానం నుండి పోటీ కోసం ప్రవీణ్ రెడ్డి, వెల్చాల రాజేందర్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. రెడ్లకి ఇవ్వాల్సిన సీట్లు ఇచ్చామని, కరీంనగర్‌లో వెలమ సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే బాగుంటుందని పార్టీలో కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇక కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉంటారు కాబట్టి ఆ సామాజిక వర్గానికి చెందిన రాజేందర్ రావు పేరు బలంగా వినిపిస్తోంది. ఇక ఆ పార్లమెంట్ పరిధిలోని మంత్రులు సైతం టికెట్ ఎవరికి ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని చెప్పడంతో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవడం పార్టీకి తలనొప్పిగా మారింది. ఇక కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని బీసీ నేతకు ఇస్తే బాగుంటుందని కొందరు నేతలు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం సీఈసీ మీటింగ్ ఉండే అవకాశం ఉంది. అంత కంటే ముందు హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు రేవంత్. ఆ తరువాత సీఈసీ మీటింగ్‌లో పెండింగ్‌లో ఉన్న మూడు స్థానాలపై నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఈ మూడు స్థానాలు ఒకదానికి ఒకటి ముడిపడి ఉన్నట్లు హస్తం నేతలు చెబుతున్నారు. సామాజిక సమీకరణాల సర్దుబాటులో ఎవరికి టికెట్ గల్లంతు అవుతుంది. ఎవరు గట్టెక్కుతారో వేచి చూడాలి.

## 14 సీట్లే లక్ష్యంగా..

14 సీట్లలో బీసీలకు కేవలం మూడు సీట్లు మాత్రమే కేటాయించడం, ఎస్సీ రిజర్వుడు సీట్లలో తెలంగాణలో అత్యధిక పాపులేషన్ ఉన్న మాదిగలకు సీట్లు దక్కకపోవడంపై ఆయా వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయి. మూడు ఎస్సీ రిజర్వ్ సీట్లలో రెండు మాల సామాజిక వర్గానికి, మరొకటి మాదిగ ఉపకులానికి దక్కడంతో.. సొంత పార్టీ నేతలు మోత్కుపల్లి నర్సింహులు పిడమర్తి రవి వంటి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ అయితే మాదిగలకు కాంగ్రెస్ వ్యతిరేకం అంటూ తూర్పారబట్టారు. ఇక తక్కువ సీట్లు ఇచ్చారంటూ బీసీ నేతలు గుర్రుగా ఉన్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ తనకు ఖమ్మం నుంచి అవకాశం కల్పించాలని గట్టి పట్టు పడుతున్నారు.పార్లమెంటు సీట్ల కేటాయింపులో సోషల్ ఇంజనీరింగ్ అంశం చర్చనీయాంశంగా మారుతుండడంతో.. పెండింగ్ లో ఉన్న మూడు సీట్ల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు రేవంత్. హైదరాబాద్ మినహా పెండింగ్ లో ఉన్న కరీంనగర్, ఖమ్మం సీట్లలో బీసీ అవకాశాన్ని పరిశీలించాలని కోరారట. ఇప్పటికే పార్టీ కూడా బీసీ కులగణన చేసి ఆ వర్గాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో.. రాజకీయంగా తగిన సీట్లు కేటాయించాలని సూచించినట్లు తెలుస్తోంది. పరిస్థితి చేయి దాటితే.. టార్గెట్ రీచ్ కాలేమంటూ అధిష్టానానికి వివరించారట రేవంత్.

## నిప్పులు చెరిగిన సంజయ్

ఆధ్వర్యంలోని బీజేపీ టీం బరిలో దిగితే, మరోవైపు ఐఎన్డీ కూటమి పేరుతో గుంట నక్కల పార్టీలన్నీ టీంగా బరిలో ఉన్నాయని విమర్శించారు. ఆ కూటమి టీంను చిత్తుగా ఓడించి 400ల స్థానాలతో కేంద్రంలో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ కొట్టబోతున్నారని స్పష్టం చేశారు. దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగామని, అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగినాయని తెలిపారు. వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని.. చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటైనాయని ఆరోపించారు. అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలిచి, మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నామనే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా కొనేనాథుడే లేరన్నారు. తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తే మిల్లర్ల, వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం.... వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ ను కూడా ప్రజలు రద్దు చేయబోతున్నారని తెలిపారు.

## గేమర్స్ తో మోడీ భూటీ

గేమర్ తన అభిప్రాయాన్ని చెబుతూ ప్రధాని మోదీని కోరారు. తద్వారా నైపుణ్యం ఆధారిత గేమింగ్కు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అయితే, దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ, గేమింగ్ పరిశ్రమలో నియంత్రణ తీసుకురావాల్సిన అవసరం లేదని, ఎందుకంటే అది బహిరంగంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అయితే, గేమింగ్, గ్యాంబ్లింగ్ను విభిన్న కోణాల్లో చూడటం గురించి కూడా చర్చ జరిగింది. ఇందులో రెండు రకాల వర్గాలు ఉంటారని పేర్కొన్నారు మరో గేమర్. ఈ అంశంపై మోదీ సంచలన విషయాలు చెప్పారు. ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకోవడం, నిబంధనలకు కట్టుబడి ఉండడం ప్రభుత్వ స్వభావమని అన్నారు. కానీ గేమింగ్ పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెందుతోంది. ఇది దాని సొంత సృజనాత్మకమైన అంశాలను కలిగి ఉంది కాబట్టి తమ ప్రభుత్వం గేమింగ్ పరిశ్రమను నియంత్రించాలని భావించడం లేదని చెప్పారు మోదీ. బదులుగా, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు

## ఢిల్లీకి కేటీఆర్

హెడ్క్వార్టర్స్లో కవిత విచారణను ఎదుర్కొంటున్నారు. సాయంత్రం 6:00 గంటల నుంచి 7:00 గంటల మధ్య న్యాయవాది, కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు అవకాశం ఉంది. ఈ సమయంలో కవితను కేటీఆర్ కలవనున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిన్న(శుక్రవారం) తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 15వ తేదీ వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15 ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఢిల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నిన్నటి నుంచే కవిత సీబీఐ విచారణ మొదలైంది. నేడు కూడా సీబీఐ విచారణను కవిత ఎదుర్కోనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ లోధి రోడ్, జవహర్ లాల్ నెహ్రూ మార్గ్లోని సీబీఐ కేంద్ర కార్యాలయంలో కవిత ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితను సీబీఐ అధికారులు ప్రశ్నిస్తున్నారు. లిక్కర్ పాలసి అక్రమాల్లో కవితను కీలక సూత్రధారి, పాత్రధారిగా సీబీఐ పేర్కొన్న సంగతి తెలిసిందే. లిక్కర్ పాలసీ రూపకల్పన, ఆమ్ ఆద్మీ పార్టీకి వంద కోట్ల ముడుపులు, సౌత్ గ్రూప్ నుంచి డబ్బు సమకూర్చడం, నిందితులు, అప్రూవర్లుగా మారిన వారు ఇచ్చిన వాంగ్మూలాలు, వాట్సాఫ్ చాట్స్పై కవతిను సీబీఐ ప్రశ్నిస్తోంది. మౌఖికంగా, లిఖితపూర్వకంగా సీసీటీవీ పర్యవేక్షణలో సీబీఐ విచారణ కొనసాగుతోంది. సీబీఐ కస్టడీలో కవితకు ప్రతి 48 గంటలకు ఒకసారి వైద్య పరీక్షలు జరగనున్నాయి.

ఆర్థిక వ్యవస్థ.. పరిపాలన వ్యవస్థ.. రాజకీయ వ్యవస్థ.. న్యాయ వ్యవస్థ.. ప్రజాస్వామ్య వ్యవస్థ.. ప్రజా హక్కులు ఇలా చెప్పుకుంటూ పోతే వ్యవస్థను పటిష్ఠం చేసి స్వేచ్ఛ ఒక్కటే చాలదు సమానత్వం కావాలని చెప్పిన వైతాళికుడు, ప్రపంచ మేధావి మహానుభావుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్... ఆయన గురించి 'జయభేరి'లో ఓ ఆర్టికల్ రాయడం ఇది నా అదృష్టంగా భావిస్తూ.. 'జయభేరి' పత్రిక చీఫ్ ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను....

# విశ్వ విజేత.. భారత భాగ్య విధాత...

# పాదాభివందనం...



✍ జయభేరి, హైదరాబాద్ :

ప్రపంచంలో ఆరు ఖండాల్లో ని 5 ఖండాల్లో అంబేద్కర్ విగ్రహం ప్రతి చోట ఉంటుంది. ఆస్ట్రేలియా న్యూజిలాండ్ ఆఫ్రికా ఖండం ఆసియా ఖండం ఇలా ప్రతి దేశంలోనూ అంబేద్కర్ పాద ముద్రలను గౌరవిస్తూ ఆయన బొమ్మను పట్టుకొని హక్కుల కోసం పోరాడుతుంది.

**నేటికి 100 సంవత్సరాలు దాటి అమెరికాను వదిలేసిన ఆయన జ్ఞాపకాలు ఇంకా నేటి అమెరికా దేశంలో ఆయన ఫోటో పట్టుకొని ఆయన నడిచిన అడుగులను గుర్తుపెట్టుకుని అంబేద్కర్ బొమ్మతో హక్కుల సాధన కోసం పోరాడుతున్న సంఘాలు అమెరికాలో రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. వందల ఏళ్లు గడుస్తున్నా అందరి మహానుభావుల కంటే అంబేద్కర్ మహానుభావుడి చరిత్ర రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ఆయన ఒక సామాన్య వ్యక్తి అని అనుకుంటే పొరపాటే... అలా అని ఆయన ఒక తత్వవేత్త ఆయన ఒక పోరాట యోధుడు ఆయన ఒక విప్లవకారుడు అని అనేక విధాలుగా ఆయనను అభివర్ణించుకోవచ్చు.**

వెలివాడల జీవితాల్లో వెలుగులో విరజింబించిన అంబా వాడేకర్ ఆయనే భీమ్రావు రాంజీ అంబేద్కర్.. లండన్ లో చదువుకునేటప్పుడు ఆయన అమెరికాను వదిలేసి లండన్ వెళ్లిన తర్వాత ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ ఆయా దేశాల్లో చట్టాలుగా చలామణి అవుతున్నాయి. ప్రపంచ దేశాలన్నింటిలోనూ సగం దేశాలు ఆయన రచనలను ఆదర్శంగా తీసుకొని దేశాలను పరిపాలిస్తున్నారు. బుద్ధుని తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వ గురువుగా భారతదేశం ఏనాడో అభివర్ణించుకుంది. కానీ నేటి సభ్య సమాజంలో విశ్వగురు అంటే కులానికి మతానికి అంటుకట్టి ఒక వర్గం వైపే అంబేద్కర్ అన్నట్టుగా చూపించే ఈ సమాజంలో అంబేద్కర్ మరిచి పోతుందేమో అని అనుకున్నారు కానీ అంతకు రెట్టింపుగా ఆయన విగ్రహాలు వందల అడుగుల్లో నిలువెత్తు సాక్షీ రూపాలుగా ఆయన విగ్రహాలు వెలుస్తున్నాయి.

ఆధిపత్య కులాల పరిపాలనలో ప్రజాస్వామ్యం మొనగాడు కొనసాగదని ఆయన భారత దేశంలో ఒక రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగపు నీడలో ప్రజాస్వామ్యాన్ని ఆవిష్కరించిన వైతాళికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు.. ఒక స్వేచ్ఛ ఉంటే సరిపోదు, అది సమానత్వం కూడా క్రోడీకరించుకొని ఉంటేనే స్వేచ్ఛకు అర్థం ఉంటుంది అని వందల ఏండ్ల క్రితమే ఆయన భవిష్యత్తును ఆలోచించుకొని ఎన్నో ఆర్టికల్స్ను రాశారు. నిజానికి భారతదేశంలో ఆధిపత్య కులాలు ఆధిపత్యపు వర్గం అధికారం చలాయిస్తుంటే రక్తరహిత ప్రజాస్వామ్యంగా ఆయన పోరాటం కొనసాగించి భారతదేశాన్ని అతిపెద్ద ప్రజాస్వామ్యంగా నేడు ప్రపంచ దేశాల ముందు నిలబెట్టాడు.

1916లో కొలంబియాలు ఆయన చదువుకుంటున్నప్పుడు కాస్టింగ్ ఇండియా అంటే యంత్రాంగం దాని పుట్టుక దాని ప్రభావం అనే విషయంపై ఆయన ఒక 16 పేజీల ఆర్టికల్ని రాసి పెట్టారు. ఎందుకంటే ఒక స్వేచ్ఛ ఉంటే సరిపోదు ఆ స్వేచ్ఛ పరిపూర్ణంగా ప్రజలందరూ అనుభవించాలి అని అంటే సమానత్వం కచ్చితంగా ఉండాలి అని ఆయన ఆనాడే వైతాళికుడిగా ఆలోచించి ప్రాథమిక హక్కులలో పొందుపరిచాడు. నిజానికి భారతదేశంలో కుల రక్కసి మహమ్మారి రెక్కలు విప్పుకొని కూరలు చాచి విషయాన్ని కక్కుతుందని ఆనాడే ఆయన గుర్తిరిగి ఒక మాట అమెరికా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు నేటికీ సజీవంగా ఉంటున్నాయి... భారతదేశంలోని ప్రజలు అమెరికాలో స్థిరపడితే అమెరికాను కూడా వదలకుండా కుల రక్కసితో అమెరికా అతలాకుతలం అవుతుంది అని చెప్పిన మాట నేటికీ సజీవంగా కనిపిస్తోంది. అందుకే వందల ఏండ్లు గడిచినా అమెరికా లాంటి అగ్రదేశాలు అంబేద్కర్ నడిచిన పాదముద్రల కోసం వెతికి ఆయన పాద ముద్రలను పూజిస్తూ గౌరవిస్తూ ఆయన బొమ్మలను పట్టుకొని హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారు.. నిజానికి జై భీమ్ అనే మాట నేడు జైశ్రీరామ్ కంటే వందల రెట్లు భారతదేశంలో మారుమోగుతుంది. అధికారం కోసం ఆధిపత్య కులాలన్నీ కలిసి దేవుని రాజకీయంలోకి లాగుతున్న నేటి నవీన నాటకీయ రాజకీయంలో జై శ్రీ రామ్ అనేది ఒక రాజకీయ నినాదంగా మారిపోతుంది.



మోతె రఘు తిరుపతి రెడ్డి
'జయభేరి' దినపత్రిక చీఫ్ ఎడిటర్

**ఈ సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానుభావుడు చెప్పిన మాట ఒకటి జ్ఞాపకం వస్తుంది. ప్రజాస్వామ్యం మనుగడ కులాలకు మతాలకు ప్రాంతాలకు సంబంధం లేకుండా ఉంటే అది ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగుతుంది అని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాడు. కానీ నేడు జరుగుతున్నది ఏమిటి కులాలతో మతాలతో ప్రాంతాలతో రాజకీయాన్ని ముడిపెట్టి నా కులం వాడు నా మతం వాడు నా ప్రాంతం వాడు అనే స్వార్థ భావాలతో రాజకీయంలో అధికారం కోసం అడ్డదారులు తొక్కి రాజకీయాల్లో అధికారాన్ని దక్కించుకుంటున్నారు. ఇదేనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన ప్రజాస్వామ్యం. ఇదేనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన అసమానతులను తొలగించాలని కోరుకున్న సమానత్వం... ఆయన జీవితం ప్రపంచానికి ఆదర్శం. ఆయన సాహసం ఈ యువతరానికి ఓ మార్గదర్శనం... ఆయన నడిచిన దారి ఆయన చదివిన పుస్తకం ఆయన రాసిన ప్రతి అక్షరం నేటి సమాజానికి ఒ కనువిప్పు అవుతుంది..**

బుద్ధున్ని కూడా వదలకుండా తన మతంలో కలిపేసుకున్న హిందూ మతాన్ని ఆయన ఈనాడు మన ధర్మ శాస్త్రాన్ని చెత్త పేపర్ల భావించి ఆయన మనుధర్మ శాస్త్రాన్ని పూర్తిగా ఖండించాడు... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ సభలో మాట్లాడిన ఏ వేదికపై మాట్లాడిన ఆయన మాటల్లో కులం రక్కసిని మహమ్మారిని కూకటి వేళ్లతో తరిమి వెయ్యాలని మాటలే మనకు స్పష్టంగా కనిపిస్తాయి. వందలు కాదు వేళ ఎండ్లైనా సరే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనలో సజీవంగానే ఉంటారు...

### ఆయన జన్మ.....

భారతదేశ రాజ్యాంగాన్ని అందించడానికి ఈ నేల తల్లి పురుడుపోసుకుందేమో... ఆయన పడ్డ కష్టం ఆయన పొందిన బాధ నేను వర్ణించాలంటే నా కళ్ళల్లో నీళ్లు చెమ్మగిల్లుతున్నాయి... నవీన నాగరికత సమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి తెలియని వాళ్ళు ఉంటే ఒక్కసారి ఈ జయంతి రోజైనా కనీసం ఆయన గురించి చదవండి... చదివింది ఓ నలుగురికి బోధించండి. అలా బోధిస్తూ నలుగురిని చైతన్య పరచండి. అదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాశివుడు కోరుకున్న ప్రజాస్వామ్యం... బహుజన సమాజ హితాన్ని కోరుతూ ఆయన చేసిన ప్రతి పోరాటం. విప్లవకారుడిగా వైతాళికుడిగా ఆర్థిక నిపుణుడిగా పరిపాలన వ్యవస్థను పటిష్ఠం చేసి రాజకీయ వ్యవస్థకు పునాదులు పోసి ప్రజాస్వామ్యాన్ని నిర్మించి ప్రజా హక్కులను పొందుపరిచి న్యాయవ్యవస్థకు ప్రాణం పోసిన నేటి మార్గదర్శి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...

నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా 'జయభేరి' న్యూస్ ప్రేక్షకులందరికీ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ శీర్షిక ద్వారా ఆయన గురించి నాకు తెలిసిన కొంత సమాచారాన్ని మీతో పంచుకున్న... తప్పులుంటే మన్నిస్తూ తెలియకుంటే తెలుసుకొని అంబేద్కర్ గురించి మరింతగా చదివి తెలుసుకొని ఈ సమాజానికి వెలుగై నిలవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను...



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## మా ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు ఆఫర్ చేశారు

▶▶ బీజేపీపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంచలన ఆరోపణలు

✍ జయభేరి, బెంగళూరు ఏప్రిల్ 13:

భారతీయ జనతా పార్టీపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. లోక్సభ ఎన్నికలకు ముందు దక్షిణాది రాష్ట్రంలో 'ఆపరేషన్ కమలం' చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.50 కోట్లు ఆఫర్ చేసిందని ఆరోపించారు. శుక్రవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.'గత ఏడాది కాలంగా బీజేపీ నా (కాంగ్రెస్) ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మా ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.50 కోట్లు ఆఫర్ చేసింది. అయితే, వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. మా ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా పార్టీని వీడరు. నా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని పూర్తి చేస్తుంది' అని సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు.అదే సమయంలో లోక్సభ ఎన్నికల్లో తమకు 400పైగా సీట్లు వస్తాయంటూ బీజేపీ చేస్తున్న ప్రచారంపై కూడా సిద్ధరామయ్య స్పందించారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్డీయేకు తగినన్ని సీట్లు రావని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా విపక్ష 'ఇండియా' కూటమికి పూర్తి మెజారిటీ రాకపోవచ్చన్నారు. కర్ణాటక రాష్ట్రంలో తమ పార్టీ 15 నుంచి 20 లోక్సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో కేసీఆర్ పని అయిపోయింది



✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం. ముఖ్య అతిథిగా హాజరైన భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు జానారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘు వీర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్. భారీగా హాజరైన కార్యకర్తలు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. మా అమ్మ ఊరు ముదిగొండ.. మా పక్క తండా వాసి బాలు నాయక్. నేను చిన్నప్పుడు ఈ నియోజకవర్గ పరిధిలో పెరిగా.. నేను హౌసింగ్ మంత్రిగా ఉన్నప్పుడు పది వేల ఇళ్లు మంజూరు చేశా.. పార్లమెంటు సభ్యుడిగా చేతనైన పనులు చేసినం.. ఈ ప్రాంత సమస్యలపై స్పష్టమైన గళం వినిపించా.. ఇరిగేషన్ మంత్రి కావడం నా అదృష్టం. కేసీఆర్ లా మాయ మాటలు చెప్పం. నేను మాటిస్తున్న.. ఎస్ ఎల్ బిసి, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తా.. ఏదుల్ల నుండి డిందికి నీళ్లుతీసుకు వస్తాం. నియోజకవర్గ పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లు పూర్తి చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా చేస్తాం. తెలంగాణ లో 14 స్థానాలు గెలవబోతున్నాం. రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల, చెమట, రక్తం, కృషి, త్యాగంతో కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చింది.. మేము పదవుల్లో ఉన్నాం.. రాష్ట్రంలో కేసీఆర్ పని అయిపోయింది...ఆ పార్టీ గురించి మాట్లాడి వేస్ట్.. ఇక బీజేపీ ఊరుకులాడుతోంది.. తెలంగాణకు బీజేపీ చేసింది ఏమీ లేదు..మోసం చేసింది... ఆంధ్రకు యూనివర్శిటీ ఇచ్చింది కానీ తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చింది.. ఏ మొహం పెట్టుకుని బిజెపి ఓట్లు అడుగుతున్నారు.. ఓట్లు అడిగే హక్కు బిజెపికి లేదు.. నల్గొండ నా స్థానంలో జరుగుతున్న ఎన్నిక.. రఘువీర్ కు భారత దేశంలో భారీ మెజారిటీ కోసం కార్యకర్తలు కృషి చేయాలని దిశానిర్దేశం.. నియోజకవర్గంలో ఏ సమస్య తీర్చడానికైనా బాలుకు నేను అండగా వుంటా.. కార్యకర్తల కష్టాన్ని గుర్తు పెట్టుకుంటా..



ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ.. నా ఉపన్యాసం తో చైతన్య వంతు లై నాయకులుగా పార్టీని నడిపిస్తున్న మిమ్మల్ని చూసి సంతోష పడుతున్నా.. ఈ దేవరకొండ కు మంత్రి ఉత్తమ్ మనువడు, ఎంపీ అభ్యర్థి రఘువీర్ మనువడు..నేను అల్లుడిని...ఇంత సంబంధ బాంధవ్యాలు కలిగిన ఈ ప్రాంతం అభివృద్ధిలో అగ్ర భాగాన ఉంచుతాం.. కేసీఆర్ అస్తవ్యస్త పాలనలో తెలంగాణ ఘోర వైఫల్యం చెందింది.. మోదీ సెంటిమెంట్ పాలన తప్ప..సామాజిక న్యాయం చేయడంలో విఫలం..ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు ఇస్తా అన్నాడు..రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి మోదీ ఏ ఒక్కటి నెరవేర్చ లేదు..దేశానికి స్వాతంత్రం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ..కాంగ్రెస్ ప్రభుత్వ హామీలన్నీ నెరవేర్చుతాం.. ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తాం.. నేను రాజకీయంలో లేకున్నా... నా నయులు మా హామీలన్నీ నెరవేర్చి.. చరిత్రలో నిలుస్తారు... మోదీకి, బిజెపికి సవాల్ విసురుతున్న..మా నల్గొండ పార్లమెంట్ మెజారిటీని.. తట్టుకోగలరా...



## ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకుని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని

- గూడూరు డిమాండ్

✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 13:

రబీ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.15 వేలు పరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి శనివారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపరిహారం ప్రకటించేందుకు భారత ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని ఈ నెలాఖరులోగా అందజేయాలని ఆయన మీడియా ప్రకటనలో కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత కారణంగా బాధిత రైతులు ఆశలు కోల్పోవడంతో పాటు మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గడిచిన నాలుగు నెలల్లో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు సమాచారం అని వెల్లడించారు. రబీ సీజన్లో దాదాపు 12 లక్షల ఎకరాల్లో సాగవుతున్న పంటల్లో దాదాపు 20 శాతం పంటలు భూగర్భ జలాలు తగ్గిపోవడం, ప్రధాన రిజర్వాయర్లలో నీటి లభ్యత లేకపోవడంతో ఎండిపోయాయని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. పశువులకు మేత కోసం చాలా వరి పొలాలు వదిలేశారు.

రాష్ట్రంలో రబీ సీజన్లో దాదాపు 65 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారన్నారు. అయితే వాటిలో 20 శాతం నీరు రాకపోవడంతో ఎండిపోయాయి. కమాండ్ ఏరియాలో కూడా పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు అని అన్నారు. కరువుతో పాటు అకాల వర్షాలు, వడగళ్ల వాన వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లిందని తెలిపారు. ముఖ్యంగా గత నెలలో తోటలు దెబ్బతిన్నాయి. దాదాపు 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి బదులు పరిహారం విషయంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్లు ఒకరిపై మరొకరు కబుర్లు చెప్పుకుంటున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఎండిపోయిన వరి పొలాలను ఒక్క మంత్రి కూడా సందర్శించలేదని, బాధిత రైతుల వేదనను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. పంట నష్టాల లెక్కింపు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా అధికార పార్టీ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నట్టు తెలుస్తోంది.

"రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఎన్యుమరేషన్ చేపట్టి నివేదికను సిద్ధం చేస్తే, దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపి నిధులు కోరవచ్చు. ఆపదలో ఉన్న రైతులను ఆదుకునేందుకు కేంద్రం వెనుకడుగు వేయదు. అయితే, ఎన్యూమరేషన్ ఇంకా ప్రారంభించలేదు, "అని ఆయన అన్నారు. గత వర్షాకాలంలో రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రబీ సీజన్లో కరువును ఎదుర్కొనేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని బిజెపి నాయకుడు అన్నారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమయ్యాయని, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుండి ఒక్క టిఎంసి నీటిని కూడా ఎత్తిపోసే అవకాశం లేదని శ్రీ రెడ్డి విమర్శించారు.

## మేడ్చల్ జిల్లా జగ్గంగూడలో జోరుగా అక్రమ ఇసుక వ్యాపారం

- అధికారుల కన్ను కప్పి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతుల ఆందోళన
- ఇప్పటికైనా అధికారులు స్పందించాలని విన్నపం

✍ జయభేరి, ఏప్రిల్ 13:



అధికారుల కన్ను కప్పి కొందరు యథేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం చేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు. మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి మండలం జగ్గంగూడ గ్రామంలోని స్థానికంగా గల వాగులో నుండి అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు కొందరు అక్రమార్కులు. జగ్గంగూడ గ్రామం నుంచి పొన్నాలకు వెళ్లే దారిలో ఉన్న వాగులో నుంచి గత కొంత కాలంగా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక వ్యాపారం తో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా కూడా రెవెన్యూ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాలని వారు కోరుతున్నారు.



## లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా కటికెల గోపి నియామకం

- మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరూ పాటు పడాలి - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

✍ జయభేరి, ఏప్రిల్ 13 :



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కటికెల గోపి నియమితులయ్యారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ అధ్యక్షతన వైస్ ఎంపిపి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. అదేవిధంగా గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏళ్ల గౌని సంతోష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా బందేల యాదగిరి ని ఎన్నుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు తమకు అప్పగించిన బాధ్యతను బాధ్యతాయుతంగా నెరవేర్చి గ్రామ మండల స్థాయిలో పార్టీని బలపర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు గోనె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మా రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కీసరి నర్సింలు, సీనియర్ నాయకుడు ఉద్దమరీ వెంకటేష్ మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మర్యాల వీరేశం గుప్త మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్ మూడుచింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెర్రీ పోతుల నర్సింలు, మూడుచింతలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకట రమణ రెడ్డి ,ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ బాల్ నర్సింహ, రాజేందరప్రసాద్ ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లపోచంపల్లిలో జోరుగా బీజేపీ ప్రచారం

- 14 వార్డులో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి

✍ జయభేరి, మేడ్చల్ :

ప్రధాని మోదీ పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని మేడ్చల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు. శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని 14వ వార్డులో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీలను నమ్మవద్దన్నారు. దేశంలో గత దశాబ్ద కాలంగా ఒక్క అవినీతి లేకుండా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న నరేంద్రమోదీ పాలనను చూసి మరోసారి బీజేపీ కి అవకాశం ఇవ్వాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి దేశ అభివృద్ధికి మద్దతుగా ఉండాలని ఆయన తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప నేత ఈటల రాజేందర్ అన్నారు. మల్కాజిగిరి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ అని అలాంటి నాయకుడు ఎంపీగా గెలిస్తే మల్కాజిగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ (సెన్సార్ బోర్డ్ మెంబర్) అమరం సరస్వతి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్, సార కిషన్, చెంచల సురేష్, బిజెపి జనరల్ సెక్రెటరీ అశోక్, కృష్ణా, బీజేవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, ప్రెసిడెంట్ బట్టికాడి విక్రమ్, జనరల్ సెక్రెటరీ సుంకు నవీన్, శ్రీకాంత్, అనిల్, వినయ్, మహిళా మోర్చా ప్రెసిడెంట్ బట్టికాడి నవనీత, నరేందర్, కృష్ణంరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆశయాలకు అనుగుణంగా మోదీ సర్కార్ : ఈటల క్షమిత



✍ జయభేరి, మేడ్చల్..

యువత ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా మోదీ సర్కారు ముందుకు సాగుతోందని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కోడలు క్షమిత అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో బిజెవైఎం మున్సిపల్ అధ్యక్షుడు బట్టికడి విక్రమ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ చౌపల్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఈటల క్షమిత, రాష్ట్ర బిజెవైఎం ప్రధాన కార్యదర్శి పవన్ రెడ్డి, కుమార్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న యువ ఓటర్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న నీతివంతమైన పాలనకు మద్దతుగా బీజేపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ప్రధాని మోదీ వివిధ రంగాలలో అద్భుత మైన మైలురాళ్లను అధిగమిస్తూ యువత బంగారు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి కోసం యువత నడుం బిగించాలని సూచించారు. అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ, కశ్మీరులో ఆర్టికల్ 370 రద్దు, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్, ఇలా చెప్పుకుంటూ పోతే నరేంద్రమోదీ దేశం కోసం ఎంతో చేశారని వివరించారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. దేశ ఆర్థిక స్థితి 10వ స్థానం నుంచి మూడో స్థానానికి వచ్చామని, 2047 కల్లా ప్రపంచంలోని అభివృద్ధి దేశాలతో పాటు మన దేశం కూడా ముందు వరసలో ఉంటుందని చెప్పారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అవుతారని, కొత్త ఓటరైనా మీ మొదటి ఓటును పార్లమెంటు ఎన్నికల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్, జిల్లా బిజెవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సుంకు నవీన్, ఉపాధ్యక్షుడు పిట్ల అశోక్, సుంకరి శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, వినయ్, అరవింద్, శివ, అభి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణా రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని స్పష్టీకరణ



✍ జయభేరి, ఏప్రిల్ 13:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేడ్చల్ జిల్లా అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శాయశక్తులా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కి విన్నవించారు.




## వాహనాల నుండి బ్యాటరీలు అపహరిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 6 బ్యాటరీలు, నగదును స్వాధీనం చేసుకున్న అల్వాల్ పోలీసులు

**జయభేరి, ఏప్రిల్ 13 :**

పార్కింగ్ చేసిన వాహనాల నుండి బ్యాటరీలు అపహరిస్తున్న ఓ వ్యక్తిని అల్వాల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతని వద్ద నుండి బ్యాటరీలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. నల్లోల్ల క్రాంతి కుమార్ అనే వ్యక్తి బ్రతుకు దెరువు నిమిత్తం 4 నెలల క్రితం అల్వాల్ వెంకటాపురం కాలనీకి వచ్చి ఓ ఇంట్లో అద్దెకు ఉంటు ఆర్మీ ఏరియాలో లేబర్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే చాలి చాలని వేతనంతో విసిగిపోయిన ఇతను బ్యాటరీలు దొంగలించి విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఇదే అదునుగా ఈ నెల 11న ఉదయం 4 గంటలకు వెంకటాపురం కాలనిలో ఇంటి బయట పార్క్ చేసి ఉన్న టూ వీలర్ బైక్ ల నుండి 6 బ్యాటరీలు అపహరించుకొని వెళ్లి స్క్రాప్ షాప్ లో అమ్మేశాడు. మిగతా బ్యాటరీలు విక్రయించేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమానం వచ్చి అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. ఇతని వద్ద నుండి ఆరు బ్యాటరీలు, పది వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. నెరస్తున్ని చాకచక్యంగా పట్టుకున్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ క్రైం సిబ్బంది ని అభినందించారు.

## దేశంలో బిజెపి గాలి విస్తోంది

- బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్
- ప్రధాని మోడీ తోనే దేశ ప్రగతి సాధ్యం - కాసుల ఈశ్వర్ గౌడ్
- మల్కాజ్ గిరి ఎంపీగా ఈటెల గెలుపు ఖాయం - కాసుల ఈశ్వర్ గౌడ్



**జయభేరి, ఏప్రిల్ 13 :**

ఈ సారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి స్థానం నుండి బీజేపీ అభ్యర్థిఈటెల రాజేందర్ గెలుపు తథ్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో ఎక్కడ చూసినా కూడా కమలం వికసిస్తోందని చెప్పారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పలువురు ఆకర్షితులై బీజేపీ లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. అదేవిధంగా ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి నుండి బరిలో నిలిచిన ఈటెల రాజేందర్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని స్పష్టం చేశారు. బీజేపీ తోనే అందరికి న్యాయం జరుగుతుందని ఈ సారి ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు.

## కాలనీ లలో భద్రతా కోసం సీసీ కెమేరాలు




**జయభేరి, కాప్రా :**

సీసీ కెమేరా ఓపెనింగ్ కార్యక్రమం లో పాల్గోన్న మ్మెల్యేబండారి లక్ష్మా రెడ్డి. కాప్రా డివిజన్ చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లడుతూ.. దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద, కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎక్కువైంది ఇటీవలి కాలంలో భద్రతా కోసం చాలామంది సీసీ కెమేరా లపై ఆధార పడుతున్నారు. ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలను పట్టించటం లో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ సంతోష్, జనరల్ సెక్రటరి శ్రీను తదితరులు పాల్గోన్నారు.



# పాఠశాలల్లో చదవడం తప్పనిసరి సబ్జెక్టుగా మార్చాలి

- పుస్తక పఠనం ముందెన్నడూ ఇంత ఆసక్తి కరంగం అనిపించలేదు : చాలా మంది పిల్లలు, తల్లిదండ్రులు వ్యాఖ్యానించారు
- మంచి పుస్తక పఠనం లో మునిగి పోవడానికి రీడింగ్ కార్నర్లు సరైన ప్రదేశాలు: టి.ఆల్ఫోన్స్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్.
- సెయింట్ పీటర్స్ హై స్కూల్ మొత్తం క్యాంపస్ను బీచ్ రీడింగ్ కార్నర్, రెయిన్బో రీడింగ్ కార్నర్, అడ్వెంచర్ రీడింగ్ కార్నర్ మొదలైన సృజనాత్మక, ఉత్తేజకరమైన రీడింగ్ కార్నర్లుగా మార్చింది.
- చాలా ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు అందుబాటులో ఉన్నందున 'టీనేజర్లు' 'స్కీనేజర్లుగా' మారుతున్నారు

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 13 :**


'DEAR' నగరంలోని ఓ పాఠశాల ద్వారా రూపొందించబడిన ఒక వినూత్న చొరవకు అద్భుతమైన స్పందన లభించింది, 1200 మంది పిల్లలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. డియర్ డ్రాప్ ఎవ్రీథింగ్ అండ్ రీడ్(అన్ని వదిలేసి పుషక పఠనం చేయండి అనే చొరవతో) , బోవెన్పల్లిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్ యొక్క వినూత్న చొరవ కు విశేష స్పందన లభించింది. 1200 కంటే ఎక్కువ మంది నర్సరీ నుండి 5వ తరగతి వరకు పిల్లలు తల్లిదండ్రులతో కలిసి శనివారం ఉదయం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డియర్ అనగా "ప్రతిదీ వదలండి.. చదవండి" అని అర్థం, ఇది పుస్తక పఠన వేడుక, ఇది వారి పిల్లల జీవితాలలో పఠనాన్ని ప్రాధాన్యతా కార్యకలాపంగా మార్చాలని తల్లిదండ్రులకు గుర్తు చేయడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు అక్కడ కూర్చుని చదవడం కంటే చాలా ఎక్కువ అనుభవం అందించింది. మొత్తం పాఠశాల ప్రాంగణం అనేక సృజనాత్మక పఠన రంగాలు, మూలలు, ప్రదేశాలుగా మార్చబడింది. అన్నీ చాలా ఆకర్షణీయంగా అలంకరించబడ్డాయి.

విరామ రీడింగ్ కోసం బీచ్ కార్నర్ ఉంది, దాని కోసం ఒక ఊయల, తాడు ఊయల ఏర్పాటు చేయబడింది. జంగిల్ రీడింగ్ కార్నర్ మరో ఆకర్షణ. ఇది సాహసోపేతమైన పఠన అనుభవం కోసం ఏర్పాటు చేయబడింది. పాఠశాల, ఉపాధ్యాయులు పఠన మూలలను సాధ్యమైనంత సృజనాత్మకంగా చేయడానికి, పిల్లలను దీర్ఘకాలిక పఠన అనుభవాన్ని కలిగి ఉండేలా ప్రోత్సహించడానికి వీలైనంతగా స్ఫూర్తిదాయకంగా చేయడానికి చాలా కృషి చేశారు. మంచి పుస్తకంలో దూరేందుకు, నిమగ్నమై పోయేందుకు రీడింగ్ కార్నర్స్ సరైన ప్రదేశమని పాఠశాల కరస్పాండెంట్ టి.అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. థీమ్ ఆధారిత రీడింగ్ కార్నర్లు ఏర్పాటు చేయబడ్డాయి, ఇక్కడ పిల్లలు వారి తల్లిదండ్రులతో కలిసి పుస్తక పఠనం చేశారని పాఠశాల కరస్పాండెంట్ Mr T. ఆల్ఫోన్స్ రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయులు కష్టపడి సృష్టించిన కలలు కనే రీడింగ్ కార్నర్లు ఊహించలేని రీడింగ్ కార్నర్లను ఏర్పాటుచేయడం వల్ల పిల్లలు సమయాన్ని గడపడానికి ఇష్టపడినారు. పఠన అనుభవంలో మునిగి పోయారు, అని Ms లిల్లీ రెబెక్కా, ఓ పిల్లవాడి తల్లి అన్నారు. పఠనం ఎప్పుడూ అంత ఉత్తేజకరమైనది నాకు ఎప్పుడు లేకుండుంది అని నాల్గవ తరగతి చదువుతున్న అలిన్ అనే పిల్లాడు చెప్పాడు. పరికరాలు, డిజిటల్ గాడ్జెట్ల నుండి పిల్లల దృష్టిని మరల్చడానికి, వారికి చాలా ముఖ్యమైన నైపుణ్యాన్ని నేర్పడానికి, పాఠశాలల్లో చదవడం తప్పనిసరి సబ్జెక్ట్గా ప్రవేశపెట్టాలని చాలా మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. చదవడం ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. కాబట్టి, పిల్లలు తమ పుస్తకాల ద్వారా అన్వేషించడానికి ఎదురుచూడడానికి బహిరంగ ప్రదేశాలను అద్భుతమైన రీడింగ్ కార్నర్లుగా మార్చడం ద్వారా వారు పఠనాన్ని సరదాగా చేసారు, అని ఒక బిడ్డ తల్లి పావని తెలిపారు. కొన్ని రీడింగ్ కార్నర్లలో పుస్తకాలు, మ్యాగజైన్లు, పీరియాడికల్స్ తో కూడిన లైబ్రరీ ఏర్పాటుచే చేయబడింది. పిల్లలు, తల్లిదండ్రుల నుంచి వస్తున్న స్పందన, ఉత్సాహాన్ని చూసి ఇక నుంచి ప్రతి నెలా మొదటి శనివారం దీన్ని పుస్తక పఠన దినోత్సవం నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సువర్ణ తెలిపారు. సెయింట్ పీటర్స్ హైస్కూల్ బహుశా భారతదేశంలో 'చదవడాన్ని' ఒక సబ్జెక్ట్గా లేదా "పఠనం'ని దాని పాఠ్యాంశాల్లో ఒక పీరియడ్గా పరిచయం చేసిన ఏకైక పాఠశాల. మొబైల్, టీవీలు, టాబ్లెట్లు, PC, ల్యాప్టాప్లు, నోట్బుక్లు, OTT, మూవీ స్క్రీన్లు, ఇతర అనేక ఎలక్ట్రానిక్ పరికరాలతో, "టీనేజర్లు" "స్క్రీనేజర్లు" అయ్యారు. ఇది మారాలి అని, చొరవలో పాల్గొన్న చాలా మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.







# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఏర్పాటు చేయాలి

- ఏప్రిల్ 20న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్ష నిర్వహణ
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

**జయభేరి, హైదరాబాద్ :**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎప్ సెట్ నీట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు. శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మోడల్ ఎప్ సెట్ నీట్ పరీక్షల పోస్టర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి మోడల్ ఇంజనీరింగ్, నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ మోడల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన తెలియజేస్తూ.. భయాన్ని పోగొడుతుంది. ప్రభుత్వం ఎప్ సెట్ నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత క్లాసులు నిర్వహించాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్ నీట్ ప్రవేశ పరీక్ష కోచింగ్ ఎత్తివేశారని దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే పరిస్థితి వచ్చిందని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులకు ఎప్ సెట్ ,నీట్ కోచింగ్ అందుబాటులో తీసుకురాగలనీ ,ప్రైవేట్ ,కార్పొరేట్ జూనియర్ కళాశాలలు , ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వారు ఎప్ సెట్ నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థుల వద్దనుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం ఎక్కడ కూడా సరిపడ వసతి సౌకర్యం కల్పించడం లేదని, అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని , ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదిన నిర్వహించే మోడల్ ఎప్ సెట్ మరియు నీట్ పరీక్ష విజయవంతానికి విద్యార్థులు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఇవ్వాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార క్రాంతి, గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ పాల్గొన్నారు.






## కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు ఆకర్షితుడనై..

- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాగ్రెస్ కండువా కప్పుకున్న ఆకుల మదుకర్

**జయభేరి, మేడిపల్లి, ఏప్రిల్13 :**

ఎమ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ ,ట్రస్మా మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఆకుల మధుకర్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆహ్వానం మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్, మలిపెద్దిసుధీర్ రెడ్డి, తుంగతుర్తి రవి, ఆకుల మదుకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల మదుకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ గ్యారంటీ పథకాలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

# నేరేడ్ మేట్ డివిజన్ బిఅర్ఎస్ నాయకుల విస్తృతస్థాయి సమావేశం

**జయభేరి, నేరేడ్ మేట్:**

నేరేడ్ మేట్, మహాబోధి ఫంక్షన్ హాల్ నేరేడ్ మేట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మీనా ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల అంజయ్య గారి అధ్యక్షతన నేరేడ్ మేట్ డివిజన్ బి అర్ ఎస్ నాయకుల విస్తృతస్థాయి సమావేశనికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్ గిరి నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి, మాజీ ఎం.బి.సి ఛైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీ లు విఫలమైన విషయంన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని, మల్కాజ్గిరి రైల్వే చక్రబంధం నుండి విముక్తి పొందాలంటే, మల్కాజ్గిరి మరింత అభివృద్ధి చెందాలంటే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మేట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, జే ఏ సి వెంకన్న, రావుల అంజయ్య, జీ కే హనుమంత్ రావు, కరంచంద్, మేడల మల్లికార్జున్ గౌడ్, బద్ధం పరశురాం రెడ్డి, ఖలీల్, చింతాం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శివ కుమార్, రమేష్, నంద ప్రసాద్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వసంత్, నరేష్, శ్యామ్, రాజు, మహాత్య, అరుణ్, వీరేశం, భారత్, శోభా, రమాదేవి, ప్రమీల, ఆర్తి, ప్రమీల, పరిమల, జయమ్మ, మాధవి, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## మద్యం తాగి జీహెచ్ఎంసి కార్మికుడు మృతి

**జయభేరి, నాచారం:**

నాచారం లోని ప్రకృతి లిక్కర్ మార్ట్ వద్ద శుక్రవారం రోజున రాత్రి మద్యం సేవించడానికి వచ్చిన కార్మికుడు ఉదయం శవం గా కనిపించడం తో షాకైనా కార్మికులు, కుటుంభ సభ్యులు. మద్యం సేవించిన తన అన్న చనిపోవడం ఏంటి అని. చనిపోయిన వ్యక్తి మొహం పైన కూడా దెబ్బలు ఉన్నాయి అని కుటుంభ సభ్యులు చనిపోయిన వ్యక్తి ని మద్యం షాప్ ముందు నిరసన చేపట్టారు. గతం లో కూడా మద్యం తాగి వ్యక్తి చనిపోయిన సంఘటన నాచారం లో చోటుచేసుకున్నది. అనుమతి లేకుండా, పార్కు స్థలం లో మద్యం దుకాణం ఏర్పాటు చేసిన పట్టించుకోని అధికారులు. ప్రజల ప్రాణాలు తీస్తున్న పట్టించుకోవడం లేదు అని స్థానికులు మండిపడుతున్నారు.అబ్కార్ శాఖ పోలీసులు మద్యం దుకాణం దారులకే వత్తసు పలకడం సిగ్గు చెటని అన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలనీ ఆందోళన వ్యక్తం చేసారు.



ఐపీఎల్‌లో మరో మ్యాచ్ అభిమానులను కట్టిపడేసింది! బంతి బంతికి ఉత్కంఠ రేపుతూ ఆఖరి గెలుపు దోబూచులాడిన పోరులో పంజాబ్‌కింగ్స్‌పై రాజస్థాన్ రాయల్స్‌దే పైచేయి అయ్యింది. 148 పరుగుల లక్ష్యఛేదనలో పడుతూ లేస్తూ సాగిన రాజస్థాన్ సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ కింగ్స్‌పై దిమ్మతిరిగే రీతిలో పంజా విసిరింది. జైస్వాల్, తనుశ్ మోస్తారు శుభారంభంతో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన రాజస్థాన్..పంజాబ్ బౌలింగ్ ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో హెట్‌మైర్ వీరవిహారంతో రాయల్స్ గెలుపు సంబురాల్లో నిలువగా, పంజాబ్‌కు మరోమారు సొంత ఇలాఖాలో నిరాశే ఎదురైంది. అవేశ్‌ఖాన్, కేశవ్‌మహారాజ్ సూపర్ బౌలింగ్‌తో పంజాబ్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేశారు.

# ఉత్కంఠ పోరులో రాజస్థాన్ గెలుపు

## సమిష్టి ప్రదర్శనతో అగ్రస్థానంలో
## చేజేతులా ఓటమిపాలైన పంజాబ్

సొంత ఇలాఖాలో పంజాబ్ కింగ్స్‌కు మరో పరాభవం. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో గత మ్యాచ్‌ను తలపిస్తూ రాజస్థాన్‌తో పోరులో పంజాబ్ గెలిచే పరిస్థితుల్లో నుంచి ఓటమి వైపు నిలిచింది. శనివారం అభిమానులకు పసందైన విందు అందించిన మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ 3 వికెట్ల తేడాతో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. దీంతో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలతో రాయల్స్ 10 పాయింట్లతో టాప్‌గేర్‌లో దూసుకెళుతుంటే..నిలకడలేమికి కేరాఫ్‌గా నిలుస్తూ పంజాబ్ నాలుగు పాయింట్లతో ఎనిమిదో స్థానంలో కొట్టుమిట్టాడుతున్నది. తొలుత కేశవ్ మహారాజ్ (2/23), అవేశ్‌ఖాన్(2/34) ధాటికి పంజాబ్ 20 ఓవర్లలో 147/8 స్కోరు చేసింది. 103 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన దశలో ఆఖర్లో అశుతోష్‌శర్మ(16 బంతుల్లో 31, ఫోర్, 3 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో గౌరవప్రదమైన స్కోరు దక్కించుకుంది. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన రాయల్స్..19.5 ఓవర్లలో 152/7 స్కోరు చేసింది. యశస్విజైస్వాల్(39), హెట్‌మైర్(10 బంతుల్లో 27 నాటౌట్, ఫోర్, 3సిక్స్‌లు) మెరుగ్గా రాణించారు. రబాడ(2/18), సామ్ కరాన్(2/25) రెండేసి వికెట్లు తీశారు. హెట్‌మైర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

టాస్‌గెలిచిన రాజస్థాన్..పంజాబ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. రెగ్యులర్ కెప్టెన్ శిఖర్ ధవన్ గాయం కారణంగా మ్యాచ్‌కు దూరం కాగా, ఆతని స్థానంలో అతర్వ తైదే(15) వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఈ మ్యాచ్‌లోనైనా బ్యాటు ఝులిపిస్తాడనుకున్న జానీ బెయిర్‌స్టో(15) మరోమారు నిరాశపరిచాడు. వీరిద్దరు కలిసి తొలి వికెట్‌కు 27 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ప్రభ్‌సిమ్రన్‌సింగ్(10) స్వల్ప స్కోరుకే పరిమితం కాగా, తాత్కాలిక కెప్టెన్ సాసమ్ కరాన్(6) తీవ్రంగా నిరాశపరిచాడు. లీగ్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న సఫారీ స్టార్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్..బెయిర్‌స్టో, కరాన్‌ను ఔట్ చేసి పంజాబ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. భారీ ఆశలు పెట్టుకున్న జితేశ్‌శర్మ(29) అంతో ఇంతో బ్యాటు ఝులిపించాడు. లివింగ్‌స్టోన్(21)తో కలిసి పంజాబ్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. అవేశ్‌ఖాన్ వేసిన ఇన్నింగ్స్ 17వ ఓవర్లో జితేశ్ ఔట్ కావడంతో ఆరో వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది. గత మ్యాచ్‌ల్లో దుమ్మురేపిన శశాంక్‌సింగ్ (9) ఈసారి సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యాడు.

ఆఖర్లో అశుతోష్‌శర్మ మూడు భారీ సిక్స్‌లు, ఫోర్‌తో చెలరేగడంతో పంజాబ్ పరువు దక్కించుకోల్గింది. లేకపోతే 120లోపే చాపచుట్టేసేది.

పంజాబ్ నిర్దేశించిన లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్(39), తనుశ్ కొటియాన్(24) ఒకింత మెరుగైన శుభారంభం అందించారు.

లివింగ్‌స్టోన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన తనుశ్ ఔట్ కావడంతో తొలి వికెట్‌కు 56 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శాంసన్(18)..జైస్వాల్‌కు జతకలిశాడు. ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబరుస్తున్న జైస్వాల్..ఈ పోరులో ఆకట్టుకున్నాడు. రబాడ బౌలింగ్‌లో షాట్ కోసం ప్రయత్నించిన జైస్వాల్..హర్షల్ పటేల్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. మరోమారు బౌలింగ్‌కు దిగిన రబాడ..ఈసారి శాంసన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆదుకుంటాడనుకున్న రియాన్ పరాగ్(23), ధృవ్ జురెల్(6) వెంటవెంటనే ఔటయ్యారు. దీంతో పంజాబ్ గెలుపుపై ఆశలు చెలరేగాయి. అయితే చివరి ఓవర్లో విజయానికి 10 పరుగులు ఆవసరమైన దశలో మొదటి రెండు బంతుల్లో పరుగులు చేయని హెట్‌మైర్ రెండు భారీ సిక్స్‌లతో మ్యాచ్‌కు తనదైన శైలిలో ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

**సంక్షిప్తస్కోర్లు**

పంజాబ్: 20 ఓవర్లలో 147/8 (అశుతోష్ 31, జితేశ్ 29, మహారాజ్ 2/23, అవేశ్ 2/34), రాజస్థాన్: 19.5 ఓవర్లలో 152/7 (జైస్వాల్ 39, హెట్‌మైర్ 27 నాటౌట్, రబాడ 2/18, కరాన్ 2/25)



# ఆరోజు ఆమె చనిపోయి ఉంటే ఇప్పుడు ఐఏఎస్ అధికారి అయ్యేదా?

- ఆత్మహత్య దేనికీ పరిష్కారం కాదు
- సమస్యలు వస్తే కుంగిపోయి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించే వారి సంఖ్య ఎక్కువే. ఒక్కసారి ఈమె జీవితాన్ని చదవండి.. మరణించాలన్న కోరిక మరణిస్తుంది.

తెలిసీ తెలియని వయసులో పెళ్లి. చిన్న వయసులోనే ఇద్దరు పిల్లలు. వేధించే అత్త, రక్తం వచ్చేలా కొట్టే భర్త. వీటన్నింటినీ భరించింది సవితా ప్రధాన్. ఏళ్లు గడుస్తున్నా పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు లేదు. కనీసం గర్భంతో ఉన్నప్పుడు కూడా పొట్ట నిండా ఆహారం తిననిచ్చేవారు కాదు అత్త, భర్త. అయినా జీవితం మీద ఆశతో బతికింది సవితా.

సవితా ప్రధాన్... మధ్యప్రదేశ్ లోని మండి గ్రామానికి చెందిన ఆదివాసి. ఆమె పదో తరగతి పూర్తి చేసింది. ఇలా పది పూర్తయిందో లేదో తన కన్నా 11 ఏళ్ళు పెద్దవాడికి ఇచ్చే అమ్మానాన్న పెళ్లి చేశారు.

ఆమెను కోడలిలా కాకుండా పని మనిషిలాగే చూసింది అత్తింటి కుటుంబం. ఎంత ఆకలేసినా అందరూ తిన్నాకే తినాలి, ఏమీ మిగలక పోతే తినకుండా పస్తులు ఉండాలి, కానీ మళ్ళీ వండకూడదు. నవ్వకూడదు. టీవీ చూడకూడదు. నలుగురితో మాట్లాడకూడదు. వీటిని ఉల్లంఘిస్తే రక్తం వచ్చేలా కొట్టేవాడు భర్త. అయినా పిల్లల కోసం అవన్నీ భరించింది.

ఇరవై ఏళ్ల వయసు రాకముందే అన్ని కష్టాలను చూసింది. ఆమెకు బతకాలన్న ఆశ రోజుకు తగ్గిపోతూ వస్తోంది. ఒకరోజు ఇక అత్త, భర్తతో వేగలేననుకుంది. తన చీరతో ఉరి వేసుకోవడానికి సిద్ధపడింది. అదే సమయంలో కిటికీలోంచి ఆమె అత్త ఆ దృశ్యాన్ని చూసింది... కానీ ఆపేందుకు ప్రయత్నించలేదు. కనీసం ఎందుకు ఇలా చేస్తున్నావని కూడా అడగలేదు. మానవత్వం లేని మనుషుల గురించి తన ప్రాణాన్ని ఎందుకు తీసుకోవాలనుకుంది సరిత. వెంటనే మెడకు చుట్టుకున్న చీరను తీసి పక్కన పడేసింది. ఇద్దరు పిల్లలను తీసుకొని బయటికి వెళ్లిపోయింది. ఓ బ్యూటీపార్లర్లో పనికి కుదిరింది. అలాగే పిల్లలకు ట్యూషన్లు చెప్పడం, వంట పనులు చేయడం... ఇలా దొరికిన పనులు చేసి పిల్లలను సాకింది. అలాగే ఆగిపోయిన చదివును మొదలుపెట్టింది. బీఏ పూర్తి చేసింది.

బీఏ పూర్తయ్యాక ఎమ్ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసింది. ఆమె చదువులో చాలా చురుకు. యూనివర్సిటీ ఫస్ట్ వచ్చింది. చదువు పూర్తయ్యాక మంచి జీతం వచ్చే ఉద్యోగం కోసం వెతుకుతుండగా యూపీఎస్సీ నోటిఫికేషన్ కనిపించింది. ఆ ఉద్యోగం ఎంత గొప్పదో ఆమె చూడలేదు. కేవలం ఆ ఉద్యోగం వల్ల వచ్చే జీతం చూసింది. ఆ జీతంతో తను, తన ఇద్దరు పిల్లలను చక్కగా పెంచుకోవచ్చని భావించింది. తన తల్లి సాయం తీసుకొని రాత్రి పగలు ఖాళీ దొరికినప్పుడల్లా చదివింది. చివరికి మొదటి ప్రయత్నంలోనే ర్యాంకు సాధించింది. అప్పుడు ఆమె వయసు కేవలం 24 ఏళ్లు.

ఆమె ఇంత పెద్ద ఉద్యోగం సాధించినా కూడా భర్త వేధిస్తూనే ఉన్నాడు. ఆ వేధింపులను ఆమె భరించలేక పోలీసులకు ఫిర్యాదు చేసి విడాకులు తీసుకుంది. ఉద్యోగం సాధించాక తన మనసుకు నచ్చిన వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. తన ఇద్దరు పిల్లలతో ఇప్పుడు సంతోషంగా ఉంది. ఆ రోజు ఆత్మహత్య చేసుకొని ఉంటే ఆమె ఇప్పుడు ఇంత పెద్ద ఉద్యోగి అయ్యేది కాదు. అందుకే తనలాంటి ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని చెబుతోంది సవితా ప్రధాన్.

ఆత్మహత్య చేసుకునే ముందు ఒక్క క్షణం ఆగి ఆలోచించండి. ఎలాంటి వారి కోసం మీరు ఇలాంటి నిర్ణయాన్ని తీసుకుంటున్నారో విశ్లేషించుకోండి. విలువ లేని వ్యక్తుల కోసం మీరు మీ ప్రాణాన్ని వృధాగా పోనివ్వకూడదు. మీకోసం మీరు బతకాలి. మీమీద ఆధారపడిన వాళ్ల కోసం బతకాలి. గొప్పగా జీవించేందుకు బతకాలి. ఒక్కసారి ఏదైనా సాధించి చూడండి. మీ బతుకుపై ఆశ కచ్చితంగా పుడుతుంది.





# ముఖంపై ముడతలా.. పాలను ఇలా వాడుకోండి

- ముఖంపై ముడతలు చికాకుగా అనిపిస్తాయి. మన అందాన్ని తగ్గిస్తాయి. అయితే పాలను ఉపయోగించి వీటిని పొగొట్టుకోవచ్చు.

చక్కని మృదువైన సిల్కీ చర్మంతో ఎక్కువ కాలం యవ్వనంగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. కానీ వయసు పెరిగే కొద్దీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గిపోయి వయసు మీద పడినట్టుగా అనిపిస్తుంది. ఇవేకాకుండా మన జీవనశైలి, కొన్ని అలవాట్లు, ఎండలో తిరగడం, పర్యావరణ కాలుష్యం, ఒత్తిడి, నిద్రలేమి, చర్మానికి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం.. ఇలా చాలా త్వరగా చర్మంపై ముడతలు రావడం మొదలవుతుంది.

ముఖంపై ముడతలు పోవాలంటే మన ఇంటి వంటగదిలోని కొన్ని ఉత్పత్తులు సహాయపడతాయి. అది కూడా మనం రోజూ వాడే పాలు ఈ చర్మం ముడతలను పోగొట్టడంలో చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పాలతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. మీ ముఖంపై ముడుతలను తొలగించడంలో మీకు సహాయపడే కొన్ని పాల ఫేస్ ప్యాక్‌లు ఉన్నాయి. ఈ ఫేస్ ప్యాక్‌లను ఉపయోగించడం ద్వారా మీరు చర్మం ముడతలను త్వరగా వదిలించుకోవచ్చు.

ఒక గిన్నెలో పచ్చి పాలను తీసుకోండి. తర్వాత కాటన్ బాల్ తీసుకుని పాలలో ముంచి ముఖం, మెడ భాగంలో అప్లై చేసి 1015 నిమిషాలు నానబెట్టాలి. తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. రోజూ రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే చర్మంపై ఉన్న మురికి తొలగిపోయి చర్మం ముడతలు పోతాయి.

ఒక గిన్నెలో అలోవెరా జెల్, పాలు తీసుకుని బాగా కలపాలి. తర్వాత దీన్ని ముఖం, మెడ, చేతులకు అప్లై చేసి కాసేపు మసాజ్ చేసి 1520 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా వారానికి 23 సార్లు వాడితే చర్మం ముడతలు సహజంగా పోతాయి.

ఒక గిన్నెలో పండిన అరటిపండును మెత్తగా చేసి అందులో 23 టేబుల్ స్పూన్ల పాలు వేసి పేస్ట్ లా చేయాలి. అనంతరం దీన్ని ముఖం, మెడ భాగంలో అప్లై చేసి 1520 నిమిషాల పాటు నాననివ్వాలి. తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. మంచి ఫలితాలను పొందడానికి దీన్ని వారానికి 23 సార్లు ఉపయోగించండి.

ముందుగా మందార పువ్వును నీడలో ఎండబెట్టి మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత 2 టీస్పూన్ల మందార పూల పొడిని ఒక గిన్నెలోకి తీసుకుని అందులో పాలు వేసి పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత దీన్ని ముఖం, మెడ భాగంలో అప్లై చేసి 1520 నిమిషాల పాటు నానబెట్టి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. దీన్ని వారానికి 23 సార్లు ఉపయోగిస్తే చర్మంపై ముడతలు పోతాయి.

ముందుగా ఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల పాలను తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ తేనె కలపాలి. అనంతరం ముఖం, మెడపై అప్లై చేసి కాసేపు మసాజ్ చేయాలి. ఆ తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా వారానికి 23 సార్లు ఉపయోగిస్తే చర్మం ముడతలు పోయి చర్మం నిగనిగలాడుతుంది, సిల్కీగా మారుతుంది.

పైన చెప్పిన చిట్కాలతోపాటుగా రోజూ తీసుకునే ఆహారంపై కూడా దృష్టి పెట్టాలి. బయట ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇంట్లోనే మంచి ఆహారం తీసుకోవాలి. మద్యం ఎక్కువగా తాగకూడదు. రోజూ ఉదయం సూర్యరశ్మికి కాసేపు నడవాలి. శరీరంలో నుంచి చెమట పోనివ్వాలి. ఎండతగలకూడదని ఎప్పుడూ ఇంట్లోనే ఉండటం కూడా సరికాదు. మీ మొత్తం ఆరోగ్యం దెబ్బతింటుంది. పాలతో చేసిన ఫేస్ మాస్క్‌లు సమర్థవంతంగా పని చేస్తాయి.










# తర్వాత ఏమవుతుందో చూడాలనిఉంది..

చేజార్చుకున్న అంగులీకం కోసం భూలోకానికి ఏతెంచిన ఇంద్రజ.. గైడ్ రాజు ప్రేమలో పడి, చివరకు దేవలోకాన్ని కూడా వదులుకుంది. తన ప్రేమకు అడ్డుగా ఉన్న అంగులీకాన్ని సముద్రంలోకి విసిరి కొట్టింది. జలధి పాలైన ఆ అంగులీకాన్ని ఓ మత్స్యం మింగింది. ప్రస్తుతానికి సినిమా సుఖాంతమైంది. 'జగదేకవీరుడుఅతిలోకసుందరి'క్లైమాక్స్ ఇది. 'మరి ఆ తర్వాత ఏమైంది?' అని ఏ కథకుడైనా ఆలోచిస్తే!? ఇది ఈనాటి కోరిక కాదు, కోట్లాది అభిమానుల దశాబ్దాల ఆకాంక్ష. ఆ మాటకొస్తే.. చిరంజీవి కోరిక కూడా అదే. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని వెల్లడించారు మెగాస్టార్. 'ఆ సినిమాకు సీక్వెల్ రావాలి. అందులో రామ్‌చరణ్, జాన్వీకపూర్ నటించాలి. నేను చూడాలి. ఇది నా చిరకాల కోరిక.' అంటూ తెలిపారు చిరంజీవి. నిజానికి 'జగదేకవీరుడుఅతిలోకసుందరి' సీక్వెల్‌పై కొన్నేళ్లుగా గాసిప్పులు వస్తూనే ఉన్నాయి. రామ్‌చరణ్ హీరోగా చేస్తున్నారనీ, ఈ సినిమా ద్వారానే జాన్వీకపూర్ తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనున్నారని గతంలో వార్తలు కూడా వచ్చాయి. కానీ 'దేవర'తో ఆమె టాలీవుడ్ ఎంట్రీ జరిగిపోయింది. అంతేకాదు, బుచ్చిబాబు సాన చిత్రంతో రామ్‌చరణ్‌తో కూడా జతకట్టేసింది. దాంతో దాదాపుగా 'జగదేకవీరుడుఅతిలోకసుందరి' టాపిక్‌కి తెరపడ్డట్టయ్యింది. అయితే.. చిరంజీవి మళ్లీ ఈ విషయాన్ని లేవనెత్తడం అభిమానుల్లో చర్చకు తెర లేచింది. ఏది ఏమైనా చిరంజీవి నిజంగా పూనుకుంటే అది పెద్ద పనేంకాదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నవ్వుల భయం

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ నటించిన హారర్ కామెడీ థ్రిల్లర్ 'కాజల్ కార్తీక'. మొదటిసారి కాజల్ దయ్యం పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో రెజీనా కీలకపాత్ర పోషించింది. 'కరుంగాపియం' అనే తమిళ సినిమాను తెలుగులో డబ్బింగ్ చేసి నేరుగా ఓటీటీలో విడుదల చేశారు. కథలోకి వెళ్తే.. లవ్ ఫెయిల్యూర్ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్న ఉమాదేవి (రెజీనా కసాండ్రా) పుస్తకాలు ఎక్కువగా చదువుతూ ఉంటుంది. స్నేహితురాలి సలహాతో పాత లైబ్రరీకి వెళుతుంది. అక్కడ ఆమెకు 'కాటుక బొట్టు' అనే పుస్తకం కనిపిస్తుంది. ఆ పుస్తకాన్ని చదువుతున్న క్రమంలో అందులోని పాత్రలన్నీ ఒక్కొక్కటిగా ఆమె ముందుకు వస్తాయి. అలా దయ్యాలుగా రెజీనా ముందుకు వచ్చిన వారిలో కార్తీక (కాజల్ అగర్వాల్) కూడా ఉంటుంది. కార్తీక ఎందుకు దయ్యంగా మారింది? ఉమాదేవి ముందుకు ఎందుకు వచ్చింది? అసలు కార్తీక ఎలా చనిపోయింది? దానికి కారణం ఎవరు? తనకు అన్యాయం చేసిన వారిపై ఆమె ఎలా పగ సాధించింది? అన్నది మిగిలిన కథ.



# అనుకున్నంత ఈజీ కాదు

హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తున్న అందాల తార కృతిసనన్. మహేష్‌బాబు హీరోగా నటించిన '1 నేనొక్కడినే'లో తన అందంతో తెలుగు ప్రేక్షకులను అలరించిన కృతి.. తాజాగా 'క్రూ' సినిమాతో బాక్సాఫీస్ తలుపుతట్టింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఈ ఇండస్ట్రీలో నటిగా, హీరోయిన్‌గా కొనసాగడం అనుకున్నంత ఈజీ కాదు. సినిమా హిట్ అయితే ఓకే. లేకుంటే దానికి హీరోయిన్‌దే బాధ్యత అనేట్టుగా చాలామంది మాట్లాడుతారు. అంతేకాదు, సినిమా ఫ్లాప్ కావడానికి ప్రధాన కారణం కథానాయికే అని తీర్మానిస్తారు. నేను నటించిన సినిమా ఫ్లాప్ అయితే దానికి నేనే కారణం అని కామెంట్స్ చేస్తుంటారు. మొదట్లో ఇలాంటి వ్యాఖ్యలకు చాలా బాధపడేదాన్ని. అయితే, ఇప్పుడు వాటికి అలవాటు పడ్డాను. ఏదైనా పనిలో సక్సెస్ కాకపోతే నెపం అమ్మాయిల మీదికి నెట్టేస్తుంటారు. తప్పుపట్టడం చాలా ఈజీ. అయితే, ఇది సరైన పద్ధతి కాదు. సినిమా హిట్, ఫ్లాప్ ఒకరి చేతుల్లో ఉండదు. దానికి టీమ్ మొత్తం కారణం అవుతుంద'ని చెప్పుకొచ్చింది కృతి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com